ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పలు పార్లమెంటరీ కమిటీలను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పునర్వ్యవస్థీకరించారు.
2. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక అభివృద్ధి, విద్యారంగ విస్తరణకు ఐఐటీ పూర్వ విద్యార్థులు, నిపుణులు సహకారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.
3. ఉక్రెయిన్ నగరాలపై రష్యా సరికొత్తగా వైమానిక దాడులకు నిరసగా, రష్యన్ చమురు శుద్ధి కర్మాగారాలపై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ ప్రకటించారు.
4. జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా గత రెండు వారాలకు పైగా సాగిన ఆసియా క్రీడలు ఈరోజు ముగియనున్నాయి.

**PARLIAMENT COMMITTEES**

వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పలు పార్లమెంటరీ కమిటీలను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పునర్వ్యవస్థీకరించారు. బీజేపీ ఎంపీ భర్తృహరి మహతాబ్ ఆర్థిక శాఖ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. ఈ కమిటీలో లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. విదేశీ వ్యవహారాల కమిటీ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌ను స్పీకర్ నియమించారు. రైల్వే కమిటీకి బీజేపీ ఎంపీ సుధీర్ గుప్తా నాయకత్వం వహిస్తారు. రసాయనాలు, ఎరువుల కమిటీ చైర్‌పర్సన్‌గా లోక్‌సభ ఎంపీ డాక్టర్ కాకోలి ఘోష్ దస్తిదార్ నియమితులయ్యారు. వ్యవసాయం, పశుసంవర్థకం, ఫుడ్ ప్రాసెసింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా

కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జీత్ సింగ్ చన్నీ, రక్షణ శాఖ కమిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీ ఎంపీ రాధా మోహన్ సింగ్ వ్యవహరిస్తారు. జలవనరుల కమిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ కమిటీ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి ఉలక నియమితులయ్యారు. సమాచార, సాంకేతిక కమిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నియమితులయ్యారు. ఈ కమిటీల పదవీ కాలం గత నెల సెప్టెంబర్ 26వ తేదీ నుండి అమల్లోకి వస్తుంది. NSD

**AP-DEEP TECH POLICY**

ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక అభివృద్ధి, విద్యారంగ విస్తరణకు ఐఐటీ పూర్వ విద్యార్థులు, నిపుణులు సహకారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. విజయవాడలో జరిగిన 'పాన్-ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సమ్మిట్ 2026'లో ఆయన మాట్లాడుతూ... అమరావతిలో 'పాన్-ఐఐటీ వరల్డ్ కౌన్సిల్' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్ర డీప్ టెక్ పాలసీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్ల రంగాలకు కీలక సిఫార్సులు అందిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా కోటి మంది ఏఐ నిపుణులను తయారుచేసే లక్ష్యంలో ఏపీ నుండి 50 లక్షల మందిని అందించాలని నిర్ణయించారు. సదస్సులో విడుదల చేసిన 'పాన్-ఐఐటీ అమరావతి డిక్లరేషన్ 2026' ద్వారా డీప్ టెక్ స్టార్టప్‌ల కోసం 500 కోట్ల రూపాయల వెంచర్ ఫండ్, విద్యాసంస్థల్లో 10 ఇండస్ట్రీ చైర్లు, 100 మంది గ్లోబల్ ఐఐటీ మెంటార్ల నెట్‌వర్క్ ఏర్పాటు చేయనున్నారు.

NSD

**NITI AAYOG MEMBER**

వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయ , సాంకేతిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా నిబంధనలు, నియంత్రణ వ్యవస్థలు రూపాంతరం చెందాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్ సభ్యుడు రాజీవ్ గౌబా చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన 5వ కౌటిల్య ఆర్థిక సదస్సులో "విఘాతాల యుగంలో నియంత్రణ పర్యవేక్షణ" అనే అంశంపై ప్రసంగిస్తూ ఆయన ఈ

వ్యాఖ్యలు చేశారు. విధానకర్తల ముందున్న సవాలు నియంత్రణ లేదా వృద్ధి మధ్య ఒకదాన్ని ఎంచుకోవడం కాదని , ప్రమాదాలను అదుపు చేస్తూనే ఆవిష్కరణలు , పోటీతత్వం, పెట్టుబడులకు తోడ్పడే నిబంధనలను రూపొందించడమేనని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు - ఎదురయ్యే ప్రమాదాల స్వభావం , ఫలితాలకు తగినట్లుగా దామాషా పద్ధతిలో ఉండాలని రాజీవ్ గౌబా అభిప్రాయపడ్డారు.

NSD

**PM-SETU**

అప్‌గ్రేడ్ చేసిన ఐటీఐల ద్వారా ప్రధానమంత్రి నైపుణ్యం, ఉపాధి పరివర్తన పథకం **PM-SETU** నేటితో ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామికవేత్తల శాఖ చేపట్టిన ఈ పీఎం-సేతు పథకం గతేడాది అక్టోబర్ 4వ తేదీన ప్రారంభించబడింది. మారుతున్న శ్రామిక శక్తి అవసరాలకు అనుగుణంగా పారిశ్రామిక భాగస్వామ్యంతో కూడిన పాలనను బలోపేతం చేయడం, శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, డిమాండ్ ఆధారిత కోర్సులను ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

NSD

**UKRAINE- RUSSIA CONFLICT**

ఉక్రెయిన్ నగరాలపై రష్యా సరికొత్తగా వైమానిక దాడులు చేపడుతోందని, దీనికి నిరసనగా రష్యన్ చమురు శుద్ధి కర్మాగారాలపై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ ప్రకటించారు. శీతాకాలానికి ముందు పౌర లక్ష్యాలపై దాడులను విస్తరించేలా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొత్త సైనిక విధానానికి ఆదేశాలు ఇచ్చారని ఉక్రెయిన్ నిఘా వర్గాలు చెబుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఈ అంశంపై క్రెమ్లిన్ నుండి ఎలాంటి స్పందన రాలేదు. అయితే తమ భూభాగంపై ఉక్రెయిన్ దాడికి ప్రతికారంగానే ఈ దాడులు జరుపుతున్నామని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**MEA:**

పాకిస్తాన్ నుండి చొరబాట్లను నిరంతరం ప్రోత్సహించడంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్ ఛార్జ్ డి ఎఫైర్స్ ను పిలిపించి తన నిరసనను తెలియజేసింది. గత శుక్రవారం పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్ వద్ద అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో జరిగిన ఘటనపై పాకిస్తాన్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది.

NSD

**ASIAN GAMES CLOSING:**

జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా గత రెండు వారాలకు పైగా సాగిన ఆసియా క్రీడలు ఈరోజు ముగియనున్నాయి. ప్రారంభోత్సవం జరిగిన నాగోయా సిటీ మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలోనే భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ముగింపు వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ ఏడాది ఆసియా క్రీడల్లో భారత్ అద్భుత ప్రదర్శన కనబరిచి, 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో కలిపి మొత్తం 85 పతకాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది.

NSD

**KARNATAKA- HOCKEY TEAM WELCOME**

ఆసియా క్రీడల్లో ఘన విజయం సాధించి తిరిగొచ్చిన భారత మహిళా హాకీ జట్టుకు బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సుదీర్ఘంగా 44 సంవత్సరాల విరామం తర్వాత భారత మహిళల హాకీ జట్టు దేశానికి ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాన్ని అందించి సరికొత్త చరిత్ర సృష్టించింది. విజయోత్సాహంతో వచ్చిన క్రీడాకారులకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ డైరెక్టర్ విష్ణు సుధాకరన్ ఘనంగా స్వాగతం పలికారు. ఆటగాళ్లను పూలమాలలతో, సాంప్రదాయ మైసూర్ పేటాతో సత్కరించి వారి ప్రతిభను కొనియాడారు.

NSD

**CRICKET - IND vs WI FINAL**

వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. మొదటి రెండు మ్యాచ్‌లలో విజయం సాధించిన భారత్, నిన్న రాత్రి ముల్లన్‌పూర్ ( న్యూ ఛండీగఢ్) వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది.

NSD

**SEKHON IAF MARATHON**

న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈరోజు 'శేఖోన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మారథాన్' రెండవ ఎడిషన్‌ను భారత వైమానిక దళాధిపతి ఏపీ సింగ్ ప్రారంభించారు. భారత వైమానిక దళం నుండి ఏకైక పరమ వీర చక్ర పురస్కార గ్రహీత అయిన ఫ్లైయింగ్ ఆఫీసర్ నిర్మల్ జిత్ సింగ్ శేఖోన్ జ్ఞాపకార్థం ఈ మారథాన్‌ను నిర్వహించారు. వైమానిక దళ యోధుల వేగం, సహనం, ఆత్మస్థైర్యాన్ని వేడుకగా చేసుకుంటూ, జాతీయ ఐక్యత, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడం ఈ మారథాన్ లక్ష్యం. ఈ పరుగును 21 కిలోమీటర్లు, 10 కిలో మీటర్లు, 5 కిలో మీటర్ల విభాగాలలో నిర్వహించారు.

NSD

**IMD**

కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లోని కొన్నిచోట్ల ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాగల రెండు రోజుల్లో మరాఠ్వాడా, విదర్భ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఉత్తర కర్ణాటక ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాలు నిష్క్రమించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఆ శాఖ తెలిపింది.

NSD

**INDONESIA EARTHQUAKE**

ఇండోనేషియాలోని సుంబవా ప్రాంతంలో ఈరోజు తెల్లవారుజామున 5.9 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపం భూమికి 10 కిలో మీటర్ల లోతులో సంభవించినట్లు ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. అయితే ఈ ప్రమాదం వల్ల ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు నివేదికలు అందలేదని పేర్కొంది.

NSD

**US- VIKSIT BHARAT UNITY RUN**

అమెరికాలో భారత రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో వర్జీనియాలోని గ్రావెల్లీ పాయింట్ పార్క్ లో 'వికసిత్ భారత్ యూనిటీ రన్' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భారతీయ అమెరికన్లు పాల్గొన్నారు. వాషింగ్టన్ సమీపంలోని పొటోమాక్ నది వద్ద రన్నింగ్, యోగా, ధ్యానం తదితర కార్యక్రమాలను నిర్వహించి ఫిట్‌నెస్, సామాజిక భాగస్వామ్యంపై అవగాహన కల్పించారు. కాగా, ప్రజలు తమ దైనందిన జీవితంలో శారీరక శ్రమ, క్రీడలను భాగం చేసుకునేలా ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2019లో 'ఫిట్ ఇండియా మూవ్‌మెంట్' అనే జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు.

NSD

**SHUKLA MP-1 04.10.2026**

**SEKHON IAF MARATHON**

The Indian Air Force Chief, Air Chief Marshal AP Singh, today flagged off the second edition of the Sekhon Indian Air Force Marathon at the Jawaharlal Nehru Stadium in New Delhi. The marathon is organised in memory of Flying Officer Nirmal Jit Singh Sekhon, the only recipient of the Param Vir Chakra from the Indian Air Force. The event celebrates the speed, endurance and supersonic spirit of the Air Warriors, while inspiring citizens to push their limits and run for national unity. The marathon is being held in three categories of 21 kilometres, 10 kilometres and 5 kilometres. Winners of the run will be awarded cash prizes of up to one lakh rupees.

Flying Officer Nirmal Jit Singh Sekhon displayed exceptional courage during the 1971 India-Pakistan War. While defending the Srinagar airfield, he single-handedly engaged six Pakistani Sabre jets in his Folland Gnat. His extraordinary bravery, exemplary leadership and complete disregard for personal safety continue to remain an enduring part of the highest traditions of the Indian Air Force.

**SAKLEN/0706**

**SANJIO DP-II 04.10.2026**

**US- VIKSIT BHARAT UNITY RUN**

In the United States, a large number of Indian Americans gathered at Gravelly Point Park in Virginia for a Viksit Bharat Unity Run organized by the Indian Embassy. The event combined running, yoga and meditation with a message of fitness and community participation. Held just outside Washington and close to the Potomac River, the event brought together members of the Indian diaspora and others as part of an initiative highlighting fitness and unity.

Prime Minister Narendra Modi launched the Fit India Movement in 2019 as a national campaign aimed at encouraging Indians to make physical activity and sports part of their daily lives.

**<<<>>> KAUMUDEE/IANS/1013**

**SHUKLA ::AARTI DP-I 04.10.2026**

**AP-DEEP TECH POLICY**

Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu has sought the cooperation of IIT alumni and professionals in advancing technology and education initiatives in the State.

Addressing the media after the Pan-IIT Andhra Pradesh Summit 2026 in Vijayawada, he said the proposed Pan-IIT World Council in Amaravati would facilitate cooperation between IIT alumni, educational institutions and industry.

Mr. Naidu said the Pan-IIT Council would provide recommendations for the State's Deep Tech Policy, covering areas including artificial intelligence, quantum computing, semiconductors, space and defence, healthcare and agritech.

He said Andhra Pradesh had set a target of contributing 50 lakh AI-skilled professionals towards the national target of one crore.

The Pan-IIT Amaravati Declaration 2026 was released during the summit. It proposes a permanent Pan-IIT Amaravati Council, a 500-crore-rupee venture fund for Deep Tech startups, 10 Industry Chairs in educational institutions and a network of 100 global IIT mentors.

The Chief Minister said the initiatives would support research, startups and industry-academia collaboration in the State.

**ALLU MURALI, VIJAYAWADA, MAIL, 0819**

**SHUKLA::AARTI MP-I 04.10.2026**

**KARNATAKA- HOCKEY TEAM WELCOME**

The Golden girls of Indian hockey were accorded celebratory welcome at Kempegowda airport after their victorious return from Asian Games in Japan. The Indian Women team has secured the Asian Games Gold medal for the country after a gap of 44 years. The jubilant team members were received by the Regional Director of Sports Authority of India Vishnu Sudhakaran a little after midnight. The team members were garlanded and felicitated with traditional Mysuru petha in recognition of their outstanding achievement in Hockey. The players were trained at SAI Bengaluru and after their successful campaign in the Asian Games, will return to their respective home states for a short visit. SAI Bengaluru will commence its National Coaching camp after a short gap to prepare our players for upcoming international competitions.

**SUDHINDRA, BENGALURU, MAIL, 0712**

**SHUKLA** **MP-II**
**04.10.2026**

**UKRAINE- RUSSIA CONFLICT**

Ukrainian President Volodymyr Zelenskyy has said that Ukraine would intensify attacks on Russian oil refineries in response to a new Russian policy of airstrikes aimed at forcing civilians to leave Kyiv and other Ukrainian cities. Zelenskyy said Ukrainian intelligence services had obtained documents indicating that Russian President Vladimir Putin had ordered a new military doctrine that expands the range of civilian targets that could be attacked ahead of the winter. According to Zelenskyy, the shift was driven by Putin's desire to project strength as Russian forces face setbacks in a key frontline region and suffer rising casualties. Meanwhile, there was no comment from Kremlin. Earlier, Russia's Foreign Ministry said Moscow would continue carrying out as systematic strikes against targets in retaliation for Ukrainian attacks on Russian territory in recent months.

**VIKAS/NET/0645**

**<<<>>> SAKLEN/1038**

NITI Aayog Member Rajiv Gauba has emphasised the need for regulatory frameworks to evolve alongside a rapidly changing geopolitical, technological and economic environment. He emphasised that the

challenge before policymakers is not to choose between regulation and growth, but to develop regulations that manage risks while supporting innovation, competition and investment. Mr Gauba stated this while addressing the plenary session on “Regulatory Oversight in an Age of Disruption” at the 5th Kautilya Economic Conclave in New Delhi yesterday. Emphasising the need for a proportionate approach, Mr Gauba said regulatory requirements should be calibrated to the nature and consequences of the risks involved.

The Ministry of External Affairs has summoned the Chargé d'Affaires of Pakistan High Commission to lodge India’s strong protest over the continued facilitation of illegal cross-border infiltration from Pakistan. India also categorically rejected the baseless and motivated allegations regarding an incident in the Ferozepur sector, Punjab, along the International Border on Friday.

**<><><>**

Pradhan Mantri Skilling and Employability Transformation through Upgraded ITIs (PM-SETU) has completed one year today. The PM-SETU scheme of the Ministry of Skill Development and Entrepreneurship was launched on 4th of October last year. The initiative seeks to strengthen industry-led governance, upgrade training infrastructure and promote demand-driven courses in line with evolving workforce requirements.

**<><><>**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Kerala, Mahe, Tamilnadu, Puducherry and Karaikal today. The IMD said that conditions are likely to become favourable for further withdrawal of southwest monsoon from remaining parts of Marathwada and Vidarbha, some more parts of Maharashtra Chhattisgarh, Telangana and North interior Karnataka during next two days.

**<><><>**

An earthquake of magnitude 5.9 struck Sumbawa region of Indonesia early this morning. According to country’s meteorological agency, the quake occurred at a depth of 10 kilometres. There were no reports of damage or injuries.

**<><><>**

The Aichi-Nagoya Asian Games 2026 are set to conclude today, bringing more than two weeks of exciting sporting action to an end. The closing ceremony will be held at the Nagoya City Mizuho Park Athletic Stadium in Japan, the same venue that hosted the opening ceremony, and is scheduled to begin at 6 PM IST.India has put up an impressive performance at this year's Games, securing fourth place in the overall medal standings with a tally of 85 medals, including 21 gold, 27 silver and 37 bronze.

**<><><>**